# అతిరధులు-మహారధులు

రధులు, అర్ధరధులు, అతిరధులు, మహారధులు, అందరు అత్యావసరంగా గుమికూడారు మహారధి 'మూర్తి' శిబిర మనబడే హాస్టలు రూములో. అతిరధులు, మహారధులు ఆసనాల నలంకరించి, సిజర్సు సిగరెట్లు కాల్చటం మొదలెట్టేపాటికి, రధులు, అర్ధరధులు చాపలమీద చతికిలపడి, తాజమహాల్స్ తగలెయ్యటం మొదలెట్టారు కాని అందరి ముఖపద్మాలలో విచారరేఖలు వున్నాయి కాస్తో కూస్తో ప్రతివారూ తరుణోపాయానికై తహతహలాడుతున్నారు.

అందరికీ మధ్యగా 'కథానాయకుడు' మూర్తి విచారసాగర డోలికల్లో తూగిసలాడుతూ, ఖిన్నుడై, మధ్య మధ్య తనలో తనే కుంగిపోతూ కూర్చున్నాడు.

మూర్తిఅంటే సామాన్యుడా నిక్షేపంగా, ఒకటి, రెండు పంచవర్ష ప్రణాళికల్లో, ఆ ఇంటర్ మిడియెట్‌ను కాస్త పిల్చి పిప్పిచేసి "మహారధి" అనే బిరుదుపొంది, అంతటితో తృప్తిజెందక, రేపో మాపో ఈ బి. ఎస్ సి ని కాస్తా హారీ అనిపించగల తాహతులో తులతూగుతున్నాడు. ఏదో యింటిదగ్గరనుండి, నెలనెలకు చచ్చినట్లు వచ్చే నూరు రూపాయిలకు, మరో అర్ధనూరు అప్పు జతజేసి చేన్నీళ్ళకు చన్నీళ్ళన్నట్లు సర్దుకపోతూవున్న ఆదర్శవిద్యార్థి కొద్దోగొప్పో సిగ్గు, లజ్జ, జ్ఞానం, తగిన మోతాదుల్లో గలవాడు కాబట్టే, కాదనకుండా రోజుకు, అరగా, అరగారా 3, 6 పార్లన్నా షోన్లు చూస్తూ, అడపా తడపా సినీనటు లుపయోగించే పౌడరు నే వుపయోగిస్తూ కాలాన్ని నెట్టుకొస్తున్నాడు

అలా పై సదరువిధంగా కళకళలాడుతూ కాలాన్ని వెళ్లబుచ్చే కథానాయకుడు "మూర్తి" ఓనాటి సాయంకాలం హఠాత్తుగా బోలెడు భగ్నహృదయంతోపాటు, చటుక్కున మాసినగడ్డం, సంస్కారరహితమైన తలతో హాస్టల్లో ప్రత్యక్షమయ్యే పాటికి, మిత్రులు, "ఏమిటీ విచిత్రం" అన్నట్లు ఆశ్చర్యపడి "రధికమండలికి ఎట్టి వుపద్రవం" రానున్నదో అని విచారపడ్డారు.

అప్పటికప్పుడే గుప్పుమంది. ఏముంది రోజులాగే, ఈ రోజూ మూర్తి వుమన్స్ కాలేజీ అమ్మాయిలను ఉదయం 10 గంటలకు కాలేజీకి తీసుకొచ్చి, మళ్ళీ సాయంత్రం 5 గంటలకు వారి వారి యిళ్లకు పంపించే కార్యక్రమంలో నిమగ్నుడై "కారుమీద కాలేజీకి" వచ్చే వకీలు కామేశ్వరరావుగారి అమ్మాయిని, అప్పటికే కాస్త తటపటాయించి ఏదో అనేపాటికి ఆ అమ్మాయి కాస్తా కళ్ళెర్రజేసి, "కబడ్దార్" అంటూ కాలి నున్న స్లిప్పర్సును వుపయోగించిందట.

అంతే, అతిప్రకాశవంతంగా వెలిగిపోయిన మహారధి మూర్తి మానమర్యాదలు మంటగలిసి పోయాయి ఆ సంఘటన ప్రభావమే ఈ నాడిలా నీళ్ళు, నిద్ర, కనీసం రెండో ఆట సినిమా అన్నా లేకుండా, రాత్రి పదిగంటలకు రధిక మండలిని సమావేశపరచింది మూర్తి శిబిరంలో.

కొద్దిగా క్రుంగిపోయిన మనసుతో అందుకొన్నాడు అతిరధుడుగా చెలామణి అవుతూన్న అనంతం, "ఇదిగో, మూర్తీ! గడచిన

## గంధం యాజ్ఞవల్క్యశర్మ

దానికి నీలాంటి ధీరుడిలా విచారించటమనేది మన పూర్వ ప్రస్తుత రధికమండలికేగాక, భవిష్యత్తులో యేర్పడపోయె రధికమండలికీ, తీరని అవమానము నీ ఖ్యాతి, కీర్తి తెలియని ఓ అల్పురాలు, చేయిచేసుకున్నంత మాత్రాన మనం చేతులు ముడుచుకు విచారపడటం" నీళ్ళు నమలినట్లు చప్పరించేసాడు

"అంతే మూర్తీ! జీవితంలో యిలాంటి సంఘటనలు లక్షలకు లక్షలు జరిగిన వారంతా మరుక్షణంలో వాటిని మరచిపోయి మంచిగా మసలినట్లు ప్రపంచచరిత్ర ఎలుగెత్తి చాటుతోంది" అంటూ తన చరిత్ర జ్ఞానాన్ని వెళ్లగక్కాడు మరో మహారధి మాణిక్యారావు

ఏమీ మాట్లాడకుండా వుండటం బాగా లేదన్నట్లు "అవునవునన్నాడు" అర్ధరధి విఠల్ రావు.

మరికొందరు 'నిజమన్నారు'. యింకా మరికొందరు "నిజం, నిజం" అన్నారు.

శర్మ "అంతేరా, మూర్తీ! నిదురపో ముందర, ఆ నిదురలో గతాన్ని మరిచిపో!" అన్నాడు చనువుకొద్దీ

"అలాగే చేస్తాదులే" అన్నాడు సత్యం భరవసాకోసం.

కాని కథానాయకునిస్థితి కడుఘోరంగా తయారయింది. గద్గదస్వరంతో "ఒరేయ్ లాభం లేదురా; చేతులు దాటిపోయింది. ఆ అమ్మాయిమీద అంతులేని ప్రేమ పుట్టింది. ఆ ప్రేమకు .. " అంటుండగనే మూర్తి గొంతు పూడుకుపోయింది మనిషి నిలువునా నీరసపడిపోయి తల దించేసాడు.

మూర్తి మాటలు వినేపాటికి మిత్రబృంద మొక్కసారిగా వచ్చిన కష్టానికి హాహాకారాలు చేసారు.

మహాజ్ఞాని, మహారధి మహామహా మంచి వాడైన మూర్తి ఈ నాటికిలా "ప్రేమపిచ్చి"లో పడిపోవటంతో రధికమండలి విభ్రాంతి చెందింది.

తక్షణం "ఇది తగదు" అనే నిర్ణయానికొచ్చేసింది. ఆ నిర్ణయానికి రావటమేమిటి, మరు నిమిషంలో నిర్భయంగా, నిర్ణయాన్ని ప్రకటించింది

ఏమైనా మూర్తి "మహారధి" ఆ నిర్ణయాన్ని శిరసావహించటానికి సాహసించలేకున్నాడు. "కావలిస్తే మిత్రుల్ని, తల్లిదండ్రుల్ని, చివరకు సినిమాలనుకూడా త్యజించి భగ్నహృదయంతో బాధనైనా సహిస్తా కాని "కామేశ్వరరావుగారమ్మాయి, కమలాన్ని కాదనటం కలలోని కబురు" అంటూ అవిరళంగా పొర్లుకవస్తున్న దుఃఖాన్ని ఆపుకొంటూ చెప్పేశాడు.

కథ అడ్డంతిరగటంతో, మాణిక్యారావు మాటలుడిగి, మౌనం వహించాడు

అనంతం ఆలోచించటం మొదలెట్టాడు. సత్యం, శర్మ చెరోప్రక్క మూర్ఛజెందే ప్రయత్నంలో పడ్డారు.

* * *

రాత్రి తెల్లవార్లూ తర్జనభర్జనలుజరిగాయి తలో వుపాయాన్ని సూచించారు.

కొన్నాళ్ళపాటు మౌనం వహించటం మంచిదన్నాడు మాణిక్యారావు

"కాదు, వేడిలో వేడి. ఏదో నిర్ణయం ఇప్పుడే జరగా"లన్నాడు సత్యం.

చివరకంతా ఓ నిర్ణయానికి రాబోయి, రెండు మూడు నిర్ణయాల కొచ్చేసారు—

మొదటిది "మూర్తి" పేపరుబాయ్‌గా చేరి ఆరూ పేణా "కమలం" ప్రేమకు పాత్రుడవ్వటం; రెండు "రిక్షావాలా"గా మారి అదే ఆదర్శాన్ని సాధించటం. ఇక చివరిసారిగా "కామేశ్వరరావుగారి కాళ్లా వేళ్లా పడి, ఆయనదగ్గరే గుమస్తాగిరి సంపాదించటం.

అంత ఆదర్శసాధనలో, ఈ మాత్రపు హైన్యానికి పాల్పడటం ఏమంత గణనీయం కాదని, 'అపత్సమయం, ఆపద్ధర్మంలాంటి పదాలు తోడునీడగావుండగా పైనిర్ణయాలు, పనికిమాలినవి కావని నిర్ణయించారు.

అందరూ "భలే" అన్నారు.

మూర్తి "సరే" అన్నాడు.

* * *

కష్టాలన్నీ కట్టకట్టుకొస్తాయి ఈదుర్దినాల లోనే మరికొన్ని దుర్వార్తలు, 'రథికమండలిని' రంపపుకోత కోసాయి

మూర్తి చేసిన ప్రయత్నాలన్నీ మొహమాటం లేకుండా విఫలమయ్యాయి కామేశ్వరరావు కొదన్నాడు పేపరు ఏజంటు వీల్లేదన్నాడు. రిక్షావాలాపని, బహువాటంగావున్నా కమలానికి కారు వుందనే విషయం జ్ఞాపకొని కొచ్చేపాటికి నీరు కారిపోయాడు-మూర్తి

ఇపుడు మూర్తిమూర్తే మారిపోయింది, గడ్డం రెట్టంపైయింది విచారం రెండింతలయింది, దుఃఖం వుప్పెనలా పొంగుకొస్తోంది

మూర్తి రూపే కాదు, రూము స్థితిగతులూ మారిపోయాయి, సర్వకాల సర్వావస్థల యందు విడనాడకుండా టేబుల్‌ను అలంకరించివుంచే సినీనటీమణుల చిత్రాలస్థలాల్లో, ప్రపంచ ఖ్యాతికొంచిన భగ్నహృదయులు, ప్రేమపిపాసులైన దేవదాసు, ఖయాస్, సలీమ్‌ల చిత్రాలు వచ్చాయి పొరపాటున కూడ "ఆలోచించటమనే" చిక్కులోపడని, మూర్తి యిప్పుడు సర్వకాలసర్వావస్థల యందు ఆలోచనాపరంపరలలో మునిగి తేలుతున్నాడు.

నిమిషానికో ఆలోచన — క్షణానికో నిర్ణయం—"ఆకాశంలో శూన్యం వుందనే" విషయం నిమిష నిమిషానికి అవగాహనవుతోంది.

* * *

టౌనులో తెల్లవారిన రెండు మూడు గంటలకే హాస్టల్లో భళ్లున తెలతెలవారింది అంత తొందర్లో తెల్లవారినందుకే ఆశ్చర్యపడుతూ వుంటే, "మహారథి మూర్తి" రూములో లేడురో, అనే వార్తలాంటి కేక, అందర్నీ ఆశ్చర్య స్థితినుండి, చటుక్కున స్తంభించే స్థితికి లాక్కెళ్ళింది

పట్టుమని 8 గంటలన్నా కాకముందే మూర్తి నిద్రలేవటం, పైగా, రూమునుండి అదృశ్యుడవటం! ఎక్కడివారక్కడే త్వరత్వరగా తయారయి టౌనులోకి పరుగెత్తారు "మహారథి" ఏ యుద్ధభూమి కెళ్లాడో చూడటానికి.

అర్ధ గంటలో అంతా తెలిసిపోయింది మూర్తి 'కమలం కారుక్రింద పడ్డాట్ట'

"ఆ!" అంటూ పరుగెత్తారంతా, కొత్తగా తెరువబడ్డ డా॥ రఘునాథ్ హాస్పిటల్ కేసి.

"అవును, ఓవల్‌టైన్
సకల వేళలా మంచిదే!"




పిల్లల తరుణి అనుభవాన్నిబట్టి, "ఓవల్‌టైన్" ఎంత మంచిదో ఈ వృద్ధ నారీమణికి తెలుసును. ఆమె మనుమడికి గూడ అది నచ్చింది. ఎందువల్లనంటే "ఓవల్‌టైన్" గుణములో ఎప్పుడూ మార్పు ఉండదు. దాని పోషణ విలువ, విటమినుల చేరిక, ఉన్నత ప్రమాణములో ఉంటాయి.

"ఓవల్‌టైన్" పానము. దానిలో వాడిన అన్ని ద్రవ్యములు ఉన్నత ప్రమాణము నెలకొల్పును; తయారు చేసేప్పుడు "ఓవల్‌టైన్" లేబరేటరీలు ప్రతి దశలోను కఠినమైన పరీక్షలు చేయును. "ఓవల్‌టైన్" కొంత వట్టువల్లనే ప్రతి డబ్బాకు నాణ్యతలో ప్రపంచ వ్యాపితమైన ప్రఖ్యాతి అందుకొనివున్నది.

రేడియో సిలోన్ మీద ఓవల్‌టైన్ అమెచూర్ కాలక్షేపం వినండి. (హిందీ 41.72 మీటర్లు) శనివారములు రాత్రి 8 నుండి 8-30 గం. లు (ఇంగ్లీషు - 9520 కిలో సైకిల్సు 31 మీటర్లు) ఆదివారములు రా 8 నుండి 8-30 గం. లు

ప్రతి డబ్బాలో ఆరోగ్యం వున్నది

ఓవల్‌టైన్



డిస్ట్రిబ్యూటర్లు:
గ్రాహమ్స్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్

IY.407

# ★ అతిరధులు - మహారధులు ★

చావు బ్రతుకులమధ్య కన్పించాల్సినమూర్తి "చిరునవ్వు - పాడినవ్వు" మధ్య హాయిగా మల్లెపూవులాంటి పరుపుమంచంమీద కన్పించాడు నెత్తురుముద్దలో కన్పించాల్సిన మూర్తి శరీరం సర్వశోభితంగా వుంది. ఎటొచ్చీ మోకాలిదగ్గర, మోచేతిదగ్గర, కాంజేరంతు కట్లులాంటివి కట్టబడి వున్నాయి అంతకన్నా ఆశ్చర్యకరమైంది, మహాశ్చర్యప్రదమైనది "కమలం" కమలం అందించేపోజులో మూర్తిప్రక్కనే మూర్తి భవించిన సౌభ్యసుందరిలా కన్పించటం—

రధికమండలి, ఆదృశ్యం చూడటంతోటే అవసరంగా నివ్వెరపడి, తటాలున తిరోగమించింది హాస్పిటల్ నుండి హాస్టలుకు.

* * *

ఆ సాయంత్రమే వివరాలు సేకరించుకొచ్చాడు మాణిక్యారావు

ఇదంతా మూర్తి తెలివితేటలకు సూచన అట. తెల్లవార్లూ ఆలోచించిన మూర్తి, యుక్తిగా కమలంకారుక్రింద పడటానికి నిశ్చయించుకొనే ఆ పని చేసాట్ట "అసలు, అంతో యింతో, హాస్పిటల్ లో అమ్మాయిలకు లక్షణంగా ప్రేమకలుగుతుంది" అనే సమ్మకంకలవాడు కాబట్టే, ఈ పనికి సాహసించాట్ట—అంతే పాచిక పారింది. కమలం తనంతట తను కారుమీద హాస్పిటల్ కు తీసికొనిపోవటమేకాక స్వయంగా శుశ్రూషచేసుకొని, ఆప్యాయంగా తనకు పరిచర్య చేయటానికి నిశ్చయించుకొందిట.

అంతా చెప్పి మూర్తి అదృష్టాన్ని వేనోళ్ల కొనియాడాడు మాణిక్యారావు

"వాడంతటివాడే" ఆనందంతో అంతా తీర్మానించారు

ఆనాటినుండి అడపాతడపా వార్తలు వస్తూనేవున్నాయి మూర్తినుండి

గాయాలతోపాటు, మూర్తి ప్రేమకథా మెరుగవుతోందట నానాటికీ!

ఓనాటి సాయంకాలం సత్యం, అందుకొచ్చాడు వార్త. "కమలం ఈమధ్య కొలా





అక్కా తమ్ముడు

ఫొటో: వి. తీతు—కర్నూలు.

స్నంతా మూర్తిగాడిదగ్గరే గడిపేస్తున్నదట. డా॥ రఘునాథ్‌కు మరీ మరీ చెప్పి మందు లిప్పించేస్తున్నదట."

మర్నాటి ప్రొద్దున్నే వార్తను లాక్కొచ్చాడు, శర్మ "మూర్తి కోసం ప్రత్యేకంగా మందులు కొనుక్కు రావటం కోసం అర్ధరాత్రికి అర్ధరాత్రి డాక్టరును సైతం బలవంతపెట్టి కారులో పెద్ద బజారు కెళ్ళి మందులు పట్టుకొచ్చిందట.

తరువాతరో జే'ఎక్స్ప్రెస్' లాంటి వార్త పట్టుకొచ్చాడు, విఠల్ రావు "కమలం బజార్లో పులెన్‌ప్యాంట్లు, సిల్కు ఫ్రాక్కులు" కొంటోందట

ఆ దుపరి క్షణంలో ఏటెత్రాములా దూకేశాడు, అనంతం "కమలం మూర్తికి ప్రేమ పుత్తరాన్ని ఓదానిని సమర్పించటం జరిగిందట ఆ జరగటాన్ని సాక్షాత్తు కళ్ళారా చూచాడట తను—

"ఎలాగైనా అబలకదూ, నోటితో చెప్ప లేకపోయింది" అంటూ ముగించాడు అనంతం.

మూర్తిగాడి పెళ్ళికి కావలసిన ఏర్పాట్ల విషయం ఆలోచించటం మొదలెట్టాడు అర్ధరథి విఠల్ రావు.

"ప్రేమ తపస్సులో సఫలీకృత మనోరథుడై "ఆంధ్ర దేశంలోని అర్ధ, అతి, మహారథులారా మీరు సాధించాల్సిన విజయాలు పనికిమాలిన పరీక్షల మీద కాదురా" అన్నట్లు కొరడాచరిచినట్లు చెప్పగల్గిన తమ అనుచరుడు, సహాదరుడు, సహా మహారథుణ్ని తలుచుకొని మురిసిపోయి గర్వపడ్డారంతా!

ఈ మాత్రపు చిన్న గర్వంతో తృప్తి పడితే లాభం లేదన్నట్లు ఒక్కుమ్మడిగా "మూర్తి నభినందించటానికి" ద్విచక్ర వాహనాల నెక్కారంతా.

అంతలోనే అశనిపాతంలా ఊడిపడ్డాడు ఓ దారినపోయే దానయ్య—చేతిలో ఓ కాగితంతో వస్తూనే, అందరికి నమస్కరించాడు. నమస్కరిస్తూనే సమర్పించాడా కాగితాన్ని. సమర్పిస్తూనే, దారినబడ్డాడు, తన కింకేం పని లేదన్నట్లు.

సత్యం, సగర్వంగా అందుకోబోయాడా జాబును. అంతలోనే, అనంతం అందుకొన్నాడు. విఠల్ రావు విప్పాడు శర్మ చదవటం మొదలెట్టాడు,

"మిత్రులకు—

మళ్ళీ విచారంలో మ్రగ్గిపోతూవున్న మహారథి మూర్తి—

అంతా దగా! మోసం!

కమలం యిన్నాళ్ళనుండి నన్నాదరించినట్లు నటించినా ఆమె ప్రియుడు డా॥ రఘునాథ్. వాడికోసమే యిన్నాళ్లనుండి రాత్రింబవళ్ళు కొలుకొలిన పిల్లిలా కాచి, వేచివుంది; చివరకీనాడు, "ఓ జాబులో," తను రఘునాథ్‌ను పెళ్ళాడబోతున్నానని, తనపై నాకు ఆశలుగలవనే విషయం చూచాయగా గ్రహించానని, అలాంటి పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే... తగినశాస్తి... సగౌరవంగా జరుపుతానని వ్రాసింది.

అంతేగాదు రఘునాథ్‌తో తన వివాహం నిజమనే ధృవపత్రం (శుభలేఖ) కూడ పైజాబుకు జతచేసింది.

ఏం చెయ్యను పుట్టెడుదుఃఖం ముంచుకొచ్చేస్తున్నది. తక్షణం హాస్టలుకేసి వద్దామనుకొంటే రఘునాథ్ బిల్లు చెల్లించి కదమని కళ్ళెర్రజేస్తున్నాడు— రేపో మాపో హాస్టలు చేరతాను అల్పరథిగా.

ఇట్లు
మూర్తి—"

రథులు, అతిరథులు, మహారథులు అంతా నిశ్శబ్దంగా, రథాలను వెనక్కి తిప్పి తిరోగమించారు తిన్నగా "హాస్టల్ కేసి" అల్పరథులమైనామన్నట్లు ★


## అధైర్యపడవద్దు

శాస్త్రీయమైన, నిజమైన SEX— ADVICE పొందవచ్చును మీకు ఉండుకొన్న లక్షణములు వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది

డాక్టరు రత్నంసన్స్, (Estd 1904)
మలకపేట బిల్డింగ్స్, హైద్రాబాద్ - 2.
(దక్కన్)

